క్లుప్తంగా

ఆర్థిక సాయం



బాధితురాలికి నగదు అందజేస్తున్న దృశ్యం

సంజామల: మండల పరిధిలోని నొస్సం గ్రామానికి చెందిన కుమ్మరి మహేశ్వరికి ఆదివారం బనగానపల్లి నియోజకవర్గం కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం నాయకులు ఆర్థిక సాయం చేశారు. నంద్యాల సమీపంలో సాంబవరం గుడికి పవిత్రోత్సవాలకు వెళ్లిన మహేశ్వరి మెట్లపై జారిపడి వెన్నముఖకు గాయం కావడంతో మంచానికే పరిమితమైంది. బాధిత మహిళకు సంఘం తరపున నాయకులు రూ.11వేలు అందజేశారు. కార్యక్రమంలో సభ్యులు సురేష్, శివారం నాగరాజు, చిన్నయ్య, మహేష్ రఘురాముడు, బాబయ్య, వెంకటసుబ్బయ్య, గురప్ప జ్యోతిశ్వరుడు, నాగభూషణం, శివరామ కిట్టు, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

13 నుంచి బందేనవాజ్ ఉరుసు

ప్యాపిలి: పట్టణంలోని స్థానిక వెంకటరెడ్డి కాలనీలో వెలసిన హజరత్ ఖాజా బందేనవాజ్ గేసుద్రాస్ దర్గాలో ఈ నెల 13 నుంచి ఉరుసు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 13వ తేదీన గంధం, 14న ఉరుసు సందర్భంగా పట్టణ వీధుల మీదుగా స్వామి వారి షంషేర్ గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 15వ తేదీన జియారత్ సందర్భంగా దర్గా ప్రాంగణంలో అన్నదానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

రొట్టె, గ్రుడ్డు పంపిణీ



పౌష్టికాహారం అందిస్తున్న దృశ్యం

డోన్ టౌన్ : స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రార్థన సమయం మినిస్ట్రీస్ వారి ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం రోగులకు, గర్భిణులకు చేపట్టే పప్పు, రొట్టె,గ్రుడ్డు పంపిణీ కొనసాగింది. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకుడు జాన్ ప్రభాకర్,హోసన్నా వృద్ధాశ్రమం సూపర్‌వైజర్ భారతి,మిత్రుడు అంజి పాల్గొన్నారు.

ముస్లిం యువతి వివాహానికి 'స్ఫూర్తి' చేయూత



బీరువా అందిస్తున్న సంస్థ సభ్యులు

డోన్ టౌన్: పట్టణంలోని కొండపేటకు చెందిన జాఫర్ హుస్సేన్‌బీ దంపతుల కుమార్తె వివాహానికి స్ఫూర్తి సేవా సంస్థ సభ్యులు చేయూతనిచ్చారు. దాతల సహకారంతో రూ.10వేల బీరువాను అందజేశారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు సీసంగుంతల ఆలా మధు, హుమయున్, బాషా, బహద్దూర్, మౌలాలి, శివ తదితరులు పాల్గొన్నారు.

ట్యాంకర్‌తో నీటి సరఫరా



నీటిని పట్టుకుంటున్న దృశ్యం

ప్యాపిలి: మండల పరిధిలోని జక్కసానికుంట్ల గ్రామంలో అధికారులు ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేస్తున్నారు. గ్రామంలో డ్రైనేజీ పనులు చేపడుతుండటంతో పైప్‌లైన్ తొలగించారు. దీంతో ఎస్సీ కాలనీలో నాలుగు రోజులుగా నీటి ఎద్దడి నెలకొంది. విషయం తెలుసుకున్న ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ఆదివారం ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా ప్రారంభించారు. కాగా 60 కుటుంబాలు ఉన్న కాలనీకి ట్యాంకర్ నీరు సరపోవడం లేదని, అదనంగా నీటి సరఫరా చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

పూరాతన ఆలయంలో శ్రమదానం



ఆలయాన్ని శుభ్రం చేస్తున్న మన ఊరు- మన గుడి సభ్యులు

బేతంచెర్ల: మండలపరిధిలోని బుగ్గానిపల్లె రైల్వే స్టేషన్ సమీపాన ఉన్న పూరాతన శివాలయం చెట్లు, గడ్డి పెరిగిపోయింది. ఆదివారం బేతంచెర్ల పట్టణానికి చెందిన మన ఊరు- మన గుడి సభ్యులు ఆలయంలో శ్రమదానం చేశారు. చెత్త చెదారాన్ని తొలగించి పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా సభ్యులు అజయ్, శ్రీను, నాగేశ్వరరావు, ప్రదీప్ , వీరేష్‌లు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధిలో భక్తులు భాగస్వాములు కావడం వలన పూరాతన ఆలయాలను సంరక్షించుకోవచ్చన్నారు. ఆలయానికి పూర్వ వైభవం తీసుకరావడానికి అందరూ సహకరించాలన్నారు.

సచివాలయాలు... సేవాలయాలు!

- ప్రజలకు నేరుగా సేవలందిస్తున్న కేంద్రాలు
- ప్రతి సమస్యకూ గడువులోపు పరిష్కారం చూపుతున్న ఉద్యోగులు
- మండల కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండానే సేవలు
- వ్యయప్రయాసాల భారం తొలగిన వైనం
- అన్నివర్గాల నుంచి వెల్లువెత్తుతున్న హర్షాతిరేకాలు

బనగానపల్లె: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన సచివాలయ, వలంటీర్ వ్యవస్థలు సత్ఫలితాలిస్తున్నాయి. సచివాలయాలు, ఆర్బీకేలు, హెల్త్‌క్లినిక్ భవనాలు నిర్మించడంతోపాటు ఉద్యోగులను నియమించడంతో పల్లెలు పట్టణాలను తలపిస్తున్నాయి. అదేవిధంగా దాదాపు అన్ని సేవలూ ప్రజల ముంగిటకే అందుతున్నాయి. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన సచివాలయాలు గాంధీజీ కలలు గన్న గ్రామస్వరాజ్యం సాకారం అవుతుంది. ప్రజల వద్దకే పాలన దిశగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రతి రెండువేల జనాభాకు ఓ సచివాయాన్ని నెలకొల్పింది. ఇందు లో భాగంగా బనగానపల్లె నియోజక వర్గంలో మొత్తం 79 గ్రామ సచివాలయాను ఏర్పాటు అయ్యాయి. ప్రస్తుతం సచివాలయంలో 10–12 శాఖల ఉద్యోగులు విధులు నిర్వర్తిస్తున్న నేపథ్యంలో వారు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటున్నారు. ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు అందజేస్తున్న సచివాలయాలు సేవాలయాలు అయ్యా యని ప్రజల సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సచివాలయాల సేవల పట్ల అన్ని వర్గాల నుంచి హర్షాతిరేకాలు వెల్లువెత్తుతున్నాయి.

ప్రజల వద్దకే పాలన

సచివాలయాల ఏర్పాటుతో ప్రజల వద్దకే పాలన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యం సాకారం అవుతుంది. గత ప్రభుత్వంలో ప్రతి సమస్యకు మండల కేంద్రాలకు వెళ్లాల్సి వచ్చేది. వ్యయప్రయాసాలు భరిస్తూ వెళ్లినా అధికారులు ఉండచ్చొ... ఉండక పోవచ్చు కూడా. అధికారి ఉన్నా కలిసే అవకాశం కష్టమే. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారు. సచివాలయాల ఏర్పాటుతో ఎప్పుడు వీలుంటే అప్పుడు అలా వెళ్లి... అధికారులతో మాట్లాడి ఇలా వచ్చేస్తున్నారు ప్రజలు. సంక్షేమ పథకాలలతోపాటు పింఛన్, రేషన్ కార్డు, ఇంటి పట్టా, కుల, ఆదాయ తదితర ధ్రువ పత్రాలు సేచివాలయాల ద్వారా అందుతుండడంతో ప్రజల డబ్బుతోపాటు సమయం వృథా కా వడం లేదు. దీంతో సచివాలయ, వలంటీర్ వ్యవస్థల సేవలను ప్రతిఒక్కరూ కొనియాడుతున్నారు.

చైతన్య దిశగా ప్రజలు....

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అర్హతే ప్రామాణికంగా పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్న నేపథ్యంలో ప్రజల్లోనూ చైతన్యం మొదలైంది. సచివాలయాలకు వెళ్లి సంక్షేమ పథకాల వివరాలు తెలుసుకుంటున్నారు కూడా. గతంలో ఏ పథకం ఎందుకు రావడం లేదనే ప్రశ్నకు సమాధానం ఉండేది కాదు. నేడు ఆ సమాధానం సచివాలయ ఉద్యోగుల నుంచి లభిస్తుంది. సచివాలయ ఉద్యోగుల, సిబ్బంది సైతం ప్రజలతో మమేకమై వారి సమస్యను పూర్తిగా అర్థం చేసుకుని సమాధానం ఇస్తున్నారు. పలానా సమస్యల మూలంగా సంబంధిత పథకం రాలేదు... అని ప్రజలకు వివరిస్తున్నారు. దీంతో ప్రజల కూడా పరిస్థితిని అర్థం చేసుకుంటూ ఆ సమస్య పరిష్కార దిశగా ముందుకు సాగుతున్నారు. ప్రతి సమస్యకు చెప్పిన గడువులోపు పరిష్కారం మార్గం చూపుతున్నారు. ఉద్యోగుల తీరుపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.



బనగానపల్లె మండలం కైప గ్రామ సచివాలయం

నియోజకవర్గంలో వివరాలు	
సచివాలయాల సంఖ్య	79
4 సంవత్సరాలుగా సంక్షేమ పథకాల లబ్ధిదారులు	4,31.524
లబ్ధి మొత్తం	రూ.894.06 కోట్లు
వైఎస్సార్‌పింఛన్‌కానుక లబ్ధిదారులు	68,576
పింఛన్‌మొత్తం	రూ.282.81 కోట్లు
జగనన్న అమ్మ ఒడి లబ్ధిదారులు	45,728
లబ్ధిమొత్తం	రూ.63.37 కోట్లు
వైఎస్సార్‌సున్నావడ్డీ లబ్ధిదారులు	71,699
లబ్ధిమొత్తం	రూ.27.44 కోట్లు
వైఎస్సార్‌రైతుభరోసా లబ్ధిదారులు	92,074
లబ్ధి మొత్తం	రూ.82.88 కోట్లు

సీఎం జగనన్న సాయం మరువలేనిది



నాకు రెండున్నరెకరాల పొలం ఉంది. మరో17 ఎకరాలు కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నా. ఓ కుమారుడు బట్టల వ్యాపారం చేస్తుండగా మరో కుమారుడు వ్యవసాయంలో చేదోడుగా ఉంటున్నాడు. ప్రభుత్వం పెట్టుబడి సాయంతోపాటు విత్తనాలు, ఎరువులు గ్రామంలోనే అందిస్తుండడంతో వ్యవసాయం లాభదాకంగా ఉంది. పింఛన్‌తోపాటు వైఎస్సార్ ఆసరా, అమ్మ ఒడి తదితర పథకాలకు ఏటా రూ. 70 వేల వరకు ఆర్థిక సాయం అందుతుంది. జగనన్న సాయం మరువలేనిది.

– నరసయ్య, కౌలు రైతు,ఇల్లూరుకొత్తపేట బనగానపల్లె మండలం

ఆర్థిక సమస్యల నుంచి గట్టెక్కుతున్నా...



నేను టైలర్‌ని... టైలరింగే జీవనాధారం. టీడీపీ పాలనలో కనీస పథకాలు లభించక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కున్నా. ఇద్దరు కూతుర్లను చదవించేందుకు నానా కష్టాలుపడ్డా. ప్రస్తుతం జగనన్న విద్యా దీవేన పథకం కింద ఆర్థిక సాయం అందుతుంది. జల్‌జీవన్ పథకం కింద ఉచితంగా కుళ్లాయి వచ్చింది. నా భార్యకు చేయూత ద్వారా సంవత్సరానికి రూ.18 500 ప్రకారం మూడేళ్లపాటు రూ.55,500 అందింది. పింఛన్ మొత్తం పెరిగింది. జగనన్న సాయంతో ఆర్థిక కష్టాల నుంచి గట్టెక్కుతున్నా.

–షేక్ జమల్‌వలి, బనగానపల్లె

సేవలు బాగున్నాయి...



సచివాలయాల సేవలు చాలా బాగున్నాయి. ప్రత్యేకించి మహిళలకు ఎంతో అనుకూలంగా ఉన్నాయి. గ్రామంలోనే ఉన్నందున సులువగా సచివాలయానికి వెళ్లగలుగుతున్నాం... సమస్యలనూ పరిష్కరించుకుంటున్నాం. స్త్రీ నిధి, వైఎస్సార్ సున్నావడ్డీ, చేయూత, ఆసరా తదితర పథకాలు మహిళల అభివృద్ధికి తోడ్పడుతున్నాయి. మా కుటుంబానికి రైతుభరోసాతో పాటు వైఎస్సార్ ఆసరా, ఈబీసీ నేస్తం, పథకాలు లభించాయి. సీఎం వైఎస్ జగన్ సాయం మరువం.

– పి.ఉషాలక్ష్మి, బనగానపల్లె

పారిశుద్ధ్య పంచాయతీలుగా తీర్చిదిద్దాలి



డంపింగ్ యార్డును పరిశీలిస్తున్న మంజులా వాణి

డోన్ టౌన్: పారిశుద్ధ్య పంచాయతీలుగా తీర్చిదిద్ద ప్రభుత్వం అందిస్తున్న పోత్సాహకాలను అందుకునేలా సర్పంచ్‌లతోపాటు సిబ్బంది కృషి చేయాలని జిల్లా పంచాయితీ అధికారి మంజుల వాణి సూచించారు. మండలంలోని యు.కొత్త పల్లె సచివాలయంలో ఆదివారం డోన్, ప్యాపిలి మండలాల పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె జగనన్న స్వచ్ఛ సంకల్పంలో చేపట్టాల్సిన అంశాలను వివరించారు. పారిశుద్ధ్య పనులను సక్రమంగా నిర్వహించి ఎప్పటికప్పుడు ఓడీఎఫ్ ప్లస్ వెబ్ సైట్‌లో ఏవిధంగా అప్‌లోడ్ చేయాలనే విషయాలను వివరించారు. అనంతరం డంపింగ్ యార్డును పరిశీలించి చెత్తసేకరణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. తడి, పోడి చెత్త వేరుగా చేసి ఇంటి వద్దకు వచ్చే బండిలో స్వచ్ఛంధంగా వేసే విధంగా ప్రజలను చైతన్య పరచాలని సూచించారు. బహిరంగ మూత్ర, మల విసర్జణ నష్టాలను ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విద్య, ఈఓఆర్డీ వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

బనగానపల్లెరూరల్: బదిలీల్లో భాగంగా మండలంలోని పలు ఉన్నత పాఠశాలల్లో రెండురోజుల నుంచి ప్రధానోపాధ్యాయులు బాధ్యతలు స్వీకరిస్తున్నారు. బనగానపల్లె జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల హెచ్‌ఎంగా బాలగంగధర్‌రెడ్డి, స్థానిక ప్రభు త్వ ఉన్నత పాఠశాల - కరిముల్లా, కొండపేట జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల - శ్రీనివాసులు, యాగంటిపల్లె జెడ్పీ ఉన్నత పాఠశాల - పద్మావతి, పలుకూరు జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎంగా గౌరిశంకర్ బాధ్యతలు స్వీకరించారు. అదేవిధంగా కైప జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎంగా భాస్కర్‌రెడ్డి, ఇల్లూరుకొత్తపేట జెడ్పీ ఉన్నత పాఠశాల- సోమశేఖర్‌రెడ్డి, పసుపల జెడ్పీ ఉన్నత పాఠశాల- రవీంద్ర, రామతీర్థం జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎంగా సోమశేఖర్ బాధ్యతలు స్వీకరించారు.

యువకుడి మృతి

కోవెలకుంట్ల: పట్టణంలోని స్వామినగర్ కాలనీకి చెందిన ఓ యువకుడు అతిగా మద్యం సేవించి ఆదివారం మృతి చెందాడు. స్థానికులు అందించిన సమాచారం మేరకు .. కాలనీకి చెందిన చిన్న సుంకన్న(32) అలియాస్ మూగెన్న చిత్తుకాగితాలు ఏరుకుంటూ అన్న, వదినల వద్ద ఉంటూ జీవనం సాగిస్తున్నాడు. రెండు రోజుల నుంచి అతిగా మద్యం తాగుతున్నాడు. ఈ క్రమంలో మద్యం తాగి గుంజలపాడు రహదారిలోని డ్రైయినేజీలో పడి మృతి చెందాడు. అటుగా వెళ్తున్న ప్రజలు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

- మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి



డిజిటల్ లైబ్రరీ నిర్మాణ భూమి పూజలో పాల్గొన్న ఆర్థిక మంత్రి బుగ్గన

బేతంచెర్ల: ప్రాచీన కాలం నుంచి నేటి వరకు ఎంతో మందికి ఉపయోగపడిన గ్రంథాలయాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, లోకజ్ఞానాన్ని పెంచుకోవాలని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సూచించారు. పట్టణంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయం సమీపాన రూ. 40 లక్షలతో చేపట్టిన డిజిటల్ లైబ్రరీ నిర్మాణానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుభాస్ చంద్రబోస్, ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డితో కలిసి మంత్రి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా బుగ్గన మాట్లాడుతూ ప్రజా సంక్షేమంతో పాటు పాలనలో కొత్త సంస్కరణలకు శ్రీకారం చుట్టి సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గ్రామ సచివాలయాలు, ఆర్బీకేలు, హెల్త్ క్లినిక్‌లతోల పాటు డిజిటల్ లైబ్రరీలను ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఈ తరానికి తగ్గట్టుగా నూతన టెక్నాలజీ కూడిన డిజిటల్ లైబ్రరీని పట్టణ ప్రజలకు త్వరలో అందుబాటులోకి తీసుకరావడం జరుగుతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుబాస్ చంద్రబోస్ అన్నారు. మంత్రి బుగ్గనను గ్రంథాలయ సంస్థ చైర్మన్, ముస్లిం పెద్దలు సత్కరించారు. అలాగే పట్టణంలోని మెయిన్ బజారులో నివాసం ఉండే వైఎస్సార్‌సీపీ యువనాయుడు బళ్లాని సూర్య, సింధుల వివాహం జరిగింది. ఈసందర్భంగా నూతన వధువరులకు మంత్రి శుభాకాంక్షలు తెలిసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి మధు శేఖర్, వైఎస్సార్‌సీపీ నాయకులు బాబుల్‌రెడ్డి, బుగ్గన చంద్రారెడ్డి, బలరామిరెడ్డి, రాజేంద్రనాథ్ రెడ్డి, దస్తగిరి, ఖాజా, సలీమ్,గూని నాగరాజు, జయరామిరెడ్డి, డక్కి శేఖర్, నగర పంచాయతీ వైస్ చైర్మన్ నాగ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు షేక్ ముబీనా, హుసేన్‌బీ, చింతల నాగిరెడ్డి, మధు, ఉర్దూ అకాడమీ సభ్యుడు మూర్తుజావలీ, స్టేట్ మైనార్టీ కార్పొరేషన్ ఫైనాన్స్ డైరక్టర్ ఖాజా హుసేన్, వాల్మీకి ఫెడరేషన్ డైరక్టర్ మురళీ కృష్ణ, డీసీ ఎంఎస్ చైర్మన్ మద్దయ్య, బీసీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ధనుంజయ అచారి పాల్గొన్నారు.

పరామర్శ

పట్టణంలోని తహసీల్‌పేట కాలనీకి చెందిన మహబూబ్ వలీ భార్య వహీదాబీ (55)గుండె పోటుతో మృతి చెందింది. ఈ మేరకు మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఆదివారం రాత్రి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు పిట్టల జాకీర్, ఖాజా, మహబూబ్ బాషా, ఉప్పుమియా తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులను పర్మనెంట్ చేయాలి

డోన్ టౌన్: మున్సిపల్ శాఖలో ఏళ్లతరబడి విధులు నిర్వర్తిస్తున్న కంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరుతూ నాయకులు ఆదివారం మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. డోన్ పర్యటనకు వచ్చిన మంత్రి బుగ్గన ఏఐటీయూసీ నాయకులు, కార్మిక సంఘాల నాయకులు కలిసి సమస్యలను విన్నవించగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.

బనగానపల్లెరూరల్: ఏపీ మోడల్ స్కూళ్లలో 6వ తరగతి ప్రవేశానికి ఆదివారం నిర్వహించిన పరీక్ష ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రశాంతంగా జరిగింది. స్థానిక రవ్వలకొండపై ఉన్న మోడల్ స్కూల్‌లో 147 మందికిగాను 130 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని చీఫ్ ఆఫీసర్ రామలక్ష్మీ తెలిపారు. డిపార్ట్‌మెంట్ ఆఫీసర్‌గా శేఖర్ వ్యవహరించారు. పరీక్షా కేంద్రాన్ని ఎంఈఓ స్వరూప తనిఖీ చేశారు.

అవుకు(కొలిమిగుండ్ల): మండల కేంద్రం కొలిమిగుండ్ల ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశ పరీక్షకు 105 మంది హాజరయ్యారని పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్ చంద్రసేనా రెడ్డి తెలిపారు. మండలంలో మొత్తం 118 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని, 13 మంది గైర్హాజరయ్యారని చెప్పారు.

ప్రశాంతంగా ప్రవేశపరీక్ష

అవుకు: మండల కేంద్రం అవుకులోని ఆదర్శ పాఠశాలలో పరీక్షల సూపరింటెండెంట్ సుబ్బరాయుడు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ మునీంద్ర ఆధ్వర్యం ఆరవ తరగతి ప్రవేశ పరీక్షలు ఆదివారం ప్రశాంతగా జరిగాయి. 63 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, 53 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని వారు చెప్పారు.

నిబంధనలు పాటించాలి

బేతంచెర్ల: ప్రైవేటు పాఠశాలల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనల మేరకు గుర్తింపు ఉన్న తరగతులనే నిర్వహించాలని ఎంఈఓ సోమశేఖర్ తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తే సంబంధింత పాఠశాల గుర్తింపు రద్దు చేస్తామని హెచ్చరించారు. ఆదివారం మోడల్ స్కూల్లో నిర్వహించిన 6వ తరగతి ప్రవేశ పరీక్షకు 131 మంది విద్యార్థులకు గాను 116 మంది పరీక్షకు హాజరయ్యారని ఎంఈఓ తెలిపారు.

కొండెక్కిన చికెన్ ధరలు!

- కిలో రూ. 300 చేరిన వైనం
- పేద, మధ్య తరగతి ప్రజలకు భారం
- అసంతృప్తి వ్యక్తం చేస్తున్న మాంసప్రియులు



కిలో రూ300 బోర్డులు ఏర్పాటు చేసి విక్రయిస్తున్న దృశ్యం.

డోన్ టౌన్: చికెన్ ధరలు కొండెక్కాయి. కనీసం ఆదివారం అయినా మాంసం తినాలనుకునే పేద, మధ్య తరగతి ప్రజకు భారంగా మారింది. దీంతో మాంసప్రియులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. చికెన్ వ్యాపారులు సిండికేట్ కావడంతో ధరలకు అడ్డు అదుపులేకుండా పోయిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. డోన్ పట్టణంలో బ్రాయిలర్ కోడి లైవ్ కిలో రూ. 150, కాల్చిన చికెన్ రూ.300, స్కిన్ లెస్ రూ. 320, బోన్‌లెస్ కిలో రూ. 500 చేరింది. ఇక నాటు కోడి లైవ్ కిలో రూ.500, నాటు కోడి మాసం కిలో రూ. 700 వరకు పాకింది. పొట్టేలు మాంసం రూ. 800 నుండి రూ.850, చేపలు బంగారు తీగ, చెప్పనాస్, వాల్గలు, పక్కెలు కిలో రూ160 నుంచి 180 వరకు, కొరమీనులు కిలో రూ. 300 వరకు విక్రయిస్తున్నారు. దీంతో ఏమీ కొనలేం.. తినలేం అన్నట్లుగా ఉంది పేద, మధ్య తరగతి ప్రజల పరిస్థితి.

అధికారుల ఆదేశాలు బేఖతార్

రెండు నెలల క్రితం డోన్ పట్టణంలోని చికెన్ వ్యాపారస్తులు సిండికేట్‌గా ఏర్పాటు అయ్యి మాసం ధరలను ఇష్టానురాజ్యాంగా పెంచుతున్నారని దినపత్రికలు కథనాలు ప్రచురించడంతో అధికారయంత్రాంగ స్పందించింది. మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, మున్సిపల్ అధికారులతో కలిసి చికెన్ వ్యాపారస్తులతో సమావేశమయ్యారు. అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించడంతో వ్యాపారులు తగ్గారు. దీంతో ధరలు కూడా కిందకు వచ్చాయి. చికెన్ కిలో రూ.200 వందల నుంచి రూ.220 వరకు విక్రయించారు. అయితే రెండు వారాలుగా చికెన్ ధరలకు మళ్లీ రెక్కలు వచ్చాయి. వ్యాపారస్తులు అధికారుల ఆదేశాలను బేఖతారు చేస్తూ రోజు రోజుకు ధరలను పెంచుతూ ఆదివారం ఏకంగా రూ.300 బహిరంగా బోర్డులు ఏర్పాటు చేసి విక్రయించారు. అధికారులు స్పందించి మాసం ధరలపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఇష్టానుసారంగా పెంచుతున్నారు



పట్టణంలో చికెన్ ధరలు ఇష్టానురాజ్యాంగ పెంచుతున్నారు. అడిగేవారు లేరని వారికి ఇష్టం వచ్చిన రేట్లు చెబుతున్నారు. ఇదేమటని ప్రశ్నిస్తే దురుసుగా మాట్లాడుతున్నారు. గ్రామాల్లో నాటు కోళ్ల అతి తక్కువ ధరలకు కొనుగోలు చేస్తూ ఇక్కడేమో కిలో రూ.700 నుంచి రూ. 750 వరకు అమ్ముతున్నారు. ప్రక్క మండలాలు ప్యాపిలి, వెల్దుర్తి గ్రామల కంటే డోన్‌లో ఎక్కువ రేట్లు, ఎమ్మిగనూరుతో పోలిస్తే కిలో చికెన్‌కు రూ. 50 నుంచి 60 రూపాయల వరకు తేడా ఉంటుంది.

– చక్రధర్, డోన్ పట్టణం

మాంసం తినడం మానుకోవాల్సిందే



ధరలు అమాంతం పెరిగాయి. ఇక మాంసం తినడం మానుకోవాల్సిందే. పొట్టేలు మాంసం ఎలాగూ తినలేం.. కనీసం చికెన్ అయినా తీసుకుందామంటూ రేట్లు పెరిగాయి. వారానికి ఒక సారి తినాలంటే వెయ్యి ఖర్చు చెయ్యాల్సిందే. పేద, మధ్య తరగతి ప్రజలు ఒక్కరోజుకు ఇంత మొత్తం ఖర్చు చేయలేరు. అధికారులే స్పందించి కనీసం చికెన్ ధరలను నియంత్రించాల్సిన అవసరం ఉంది.

– ముల్లా బాషా, పెద్దమల్కాపురం, డోన్ మండలం

యోగాసనాలు దివ్య ఔషధం



ర్యాలీని ప్రారంభిస్తున్న డీఎస్పీ

డోన్ : సంపూర్ణ ఆరోగ్యం, మానసిక వికాసానికి యోగాసనాలు దివ్య ఔషధంలా తోడ్పడుతాయని డీఎస్పీ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ నెల 18వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని గీతా యోగాసన సంఘం 13 నుంచి యోగాసనాల వారోత్సవాలను నిర్వహిస్తోంది. ఈ మేరకు యోగాసనాల ప్రయోజనాలను విరిస్తూ ఆదివారం చేపట్టిన బైకు ర్యాలీని డీఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్య జీవితంలో ప్రతిఒక్కరూ ఎన్నో ఒత్తిళ్లకు గురువుతున్నారని, యోగాసనాలు ఎంతో ఉపశమనం కల్గిస్తాయన్నారు. కార్యక్రమంలో సంఘం గురూజీ రాంపుల్లయ్య, అధక్షుడు సప్తశైల తిమ్మయ్య, కార్యదర్శి గోండ్ల శేషుపణి, ప్రముఖ న్యాయవాది నాగభూషణంరెడ్డి పాల్గొన్నారు.

వ్యవసాయానికి విద్యుత్ సరఫరా వేళలు

కోవెలకుంట్ల: మండలంలోని ఆయా ఫీడర్ల పరిధిలో సోమవారం నుంచి వ్యవసాయ రంగానికి పగటి వేళల్లో తొమ్మిది గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు ఏఈ రామసుబ్రహ్మణ్యం చెప్పారు. కోవెలకుంట్ల, గుళ్లదూర్తి, కలుగొట్ల విద్యుత్ సబ్‌స్టేషన్ల ఫీడర్ల పరిధిలో విద్యుత్ సరఫరా వేళలను తెలియజేశారు. జోళదరాశి, భీమునిపాడు, అమడాల, గుంజలపాడు, గుళ్లదూర్తి, పొట్టిపాడు, హరివరం, కొత్తపల్లె, అల్లూరు, రేవనూరు, కలుగొట్ల, కొప్పెర్ల ఫీడర్ల పరిధిలోని గ్రామాల్లో ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉంటుందని వివరించారు.

నేటి నుంచి విద్యార్థులకు బస్‌పాసుల జారీ

కోవెలకుంట్ల: 2023–24 విద్యా సంవత్సరాని సంబంధించి విద్యార్థులకు సోమవారం నుంచి బస్‌పాసులు జారీ చేస్తున్నట్లు డిపో మేనేజర్ తిరుపతయ్య తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ డిపో పరిధిలోని గ్రామాలకు చెందిన 12 సంవత్సరాల్లోపు బాలురు, 18 సంవత్సరాల్లోపు బాలికలకు ఉచితంగా బస్‌పాసులు అందజేస్తామన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు దరఖాస్తు పూర్తి చేసి స్టడీ సర్టిఫికెట్, పాస్‌పోర్టు సైజ్‌ఫోటోలతో నిర్ణీత రుసుం చెల్లించి బస్ పాసులు పొందాలని సూచించారు. అలాగే ఇంటర్, డిగ్రీ, పాలిటెక్నిక్, ఐటీఐ తదితర కోర్సులు చదివే విద్యార్థులకు సీజన్‌పాసులు అందజేస్తామని, వివిరాలకు ఆర్టీసీ డిపోలో సంప్రదించాలని సూచించారు.

నామ సంకీర్తనతో మోక్షం

బేతంచెర్ల: కలియుగంలో నామ సంకీర్తనముచే మోక్షం పొందవచ్చని పూదోట ఆశ్రమ నిర్వాహకులు గుండాగోపాలు, గౌరి హుసేన్‌రెడ్డి, భజనకృష్ణయ్య, డాక్టర్ నరసింహులు అన్నారు. పట్టణంలోని పూదోట ఆశ్రమంలో లోక కళ్యాణర్థం చేపట్టిన విష్ణు సహస్రనామ స్తోత్ర సామూహిక పారాయణం ఆదివారం కొనసాగింది. భక్తులకు అన్నదానం కార్యక్రమానికి దాతలు లక్ష్మీనారాయణ, కాల్వ రమేష్, హరిబాబు, భీమిశెట్టి హరిబాబు, వెంకటరమణ, బ్రహ్మయ్య ఆచారి, వెంకటరెడ్డి రూ. 30 వేల విరాళం అందజేశారు.